





కృత్తిక 2,3,4 పా॥
రోహిణి 1,2, 3,4 పా॥
మృగశిర 1,2 పా॥

# వృషభరాశి

ఆదాయం : 02
వ్యయం : 08
రాజ్యపూజ్యం : 07
అవమానం : 03

మీ పేరులోని మొదటి అక్షరం "ఈ,ఊ,ఏ,ఓ,వా,వీ,వు,వె" అను అక్షరములలో ఒకటి అయినచో మీదివృషభరాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ సంవత్సరం ఈ రాశివార్కి మిశ్రమ ఫలితాలు కలుగును. భయపడవలసిన పనిలేదు. ఆదాయం కొద్దిగా సమస్య అయినప్పటికి అవసరాలకు సరిపడేనంత ధనం ప్రాప్తించును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయమగును. వ్యాపారస్తులు వృత్తి జీవనం చేయు వార్కి ప్రోత్సాహం బాగుండును. సంతాన సంబంధమైన విసయాలు కొద్దిగా అననుకూలం.

**మార్చి 2010 :** ఈ మాసం ప్రారంభంలో ధనసమస్యలు కలుగును. నమ్మిన వ్యక్తివలన మోసం. ధన మోసం జరుగు సూచన. ఉద్యోగ ప్రయత్నాలు సఫలమగును. వ్యపార, వృత్తి జీవనం ప్రోత్సాహకంగా ఉండును. మాట లేక నిందపడుట లాంటి సంఘటన జరుగును జీవిత భాగస్వామితో చికాకులు.

**ఏప్రియల్ 2010 :** ఈ మాసంలో ధన వ్యయము అధికము. దూరప్రాంత సందర్శణ ప్రయాణాలు ఏర్పడును. పనులు అటంకములతో కొనసాగును. కొద్దిపాటి మానసిక ఆందోళన విచారం ఏర్పడు సూచన. నూతన ప్రయత్నాలు మిశ్రమ ఫలితాలను కలిగించును. ఛాతి సంబంధమైన ఆరోగ్య సమస్యలు. కళత్ర అసౌఖ్యం.

**మే 2010 :** ఈ మాసంలో సమస్యలు తొలగును. ధనం సర్దుబాటు జరుగును. గౌరవాభిమానాలు ఏర్పడును. జీర్ణ సంబంధమైన అనారోగ్య సమస్యలు. విద్యార్థుల ప్రయత్నాలు విజయం పొందును. గృహంలో సంతోషములు. నూతన గృహ ప్రయత్నాలు విజయం పొందును. నూతన వాహన ప్రయత్నాలు నెరవేరును. పిత్రువర్గంవారి సహాయం లభించును. దూర ప్రాంత విద్య, ఆదాయం ప్రాప్తించును. అవివాహితుల వివాహ ప్రయత్నాలు లాభించును.

**జూన్ 2010 :** ఈ మాసంలో మాతృసంబంధమైన విషయాలు ప్రతికూలం. వ్యక్తిగత సుఖం తక్కువ. ఆకస్మిక ప్రయణాలు ఏర్పడును. మాట గౌరవం ప్రాప్తించును. వివాహ ప్రయత్నాలు విజయం. గృహాలలో సంతోషం. బంధువుల కలయిక జరుగును. నూతన ఆలోచనలు కార్యరూపం దాల్చును.

**జూలై 2010 :** ఈ మాసంలో సోదర, బంధువర్గం వారి సమాయ, సహకారాలు లభించును. సోదర సఖ్యత ప్రాప్తించును. పుణ్య క్షేత్ర సందర్శణ, వ్యాపార, వ్యవహారాలలో ధన లాభం ప్రాప్తించును. నూతన ఆలోచనలు కార్యరూపం దాల్చును. ధన వ్యయం తగ్గుముఖం పట్టును. మాతృ వర్గం వార్కి ఈ మాసం అంత మంచిది కాదు. విద్యార్థులకు విద్యా విజయం.

**ఆగస్టు 2010 :** ఈ మాసంలో శారీరక సమస్యలు. వైద్య సహాయం, ధన వ్యయం, సంతాన సంబంధమైన విషయాలు ప్రతికూలం. ధనవ్యయం. వ్యాపార, వ్యవహారాలు సామాన్యం. ధన సంబందమైన విషయాలలో జాగ్రత్త వహించవలెను.

**సెప్టెంబరు 2010 :** ఆరోగ్య సమస్యలు చక్కబడును. ఈ మాసంలో కొద్దిగా గౌరవ హాని జరుగు సూచన. ఆలోచనలు కార్యరూపం దాల్చును. నూతన గృహ ప్రయత్నాలు లాభం చేకూర్చును. సంతానానికి సంబంధించిన విషయాలు కలవరపెట్టును. శత్రువిజయం ప్రాప్తించును. కోర్టు దగాదాలలో తీర్పు అనుకూలం. కళత్ర సౌఖ్యం

**అక్టోబర్ 2010 :** గత మాసం వలె ఈమాసంలో కూడా ప్రోత్సాహ వాతావరణం కొనసాగును. పిత్రవర్గంవార్కి ఈ మాసం అంత మంచిది కాదు. ఒక చిన్న పొరపాటు ఏ పెద్ద నష్టాన్ని ఈ మాసం చెల్లించును. ధనం సర్దుబాటు జరుగును. వ్యపార, వ్యవహరాలు అనుకూలం. ఈ మాసంలో నూతన ప్రయత్నాలు విఫలమగును. క్రొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చలేవు.

**నవంబర్ 2010:** ఈ మాసంలో శత్రు విజయం ప్రాప్తించును. కాని నూతన ప్రయత్నాలు, నూతన ఆలోచనలు నష్టాన్ని కల్గించును. వైవాహిక ప్రయత్నాలు విజయం పొందుట కష్టం. జీవత భాగస్వామితోసమస్యలు, ఆదాయం సామాన్యం, ధన వ్యయం అధికం. ఈ మాసంలో మాట పడుట జరుగును. ఉన్నతాధికారులవలన సమస్యలు ఏర్పడును.

**డిసెంబరు 2010:** ఈ మాసంలో వ్యాపార, వ్యవహారాలు ఆటంకములతో కొనసాగును. జీర్ణ సంబంధమైన సమస్యలు, శత్రుసంబంధమైన సమస్యలు, శత్రువిజయం, ధనాదాయం బాగుండును.

**జనవరి 2011 :** ఈ మాసం ప్రారంభంలో తీవ్రమైన ఒత్తిడి ఏర్పడును. సమస్యలు కొనసాగును. ప్రతీ సమస్య చవరి క్షణంలో పరిష్కారమై సంతోషం ఏర్పడును. ధనాదాయం సామాన్యం. ఈ మాసం చివరిలో ప్రోత్సాహక వాతావరణం ఏర్పడును.

**ఫిబ్రవరి 2011 :** ఈ మాసంలో దూరప్రాంత జీవనం కోరిక నెరవేరును. దూర ప్రాంత సందర్శన జీవనం ఏర్పడును. పట్టుదలతో ప్రతీ చిన్న కార్య విజయం పొందును. భూ సంబంధమైన వ్యవహారాలు అనుకూలం. రావలసిన ధనం చేతికి సకాలంలో వచ్చును. దైవ ఆశీస్సులు ప్రాప్తించును. దేవతలు అనుగ్రహం ప్రాప్తించును. ఈ మాసం అత్యంత సంతోషాన్ని కలిగించును.

**మార్చి 2011 :** వ్యవహారవిజయం ప్రాప్తి. నూతన వాహన ఆశనెరవేరును. జీవిత సంతోషాలు ప్రాప్తించును. ధనవ్యయం కొద్దిగా అధికం. బంధు సహకారం తగ్గును. ధనాదాయం సామాన్యం.